తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం,30.04.2024 పేజీలు : 08
Follow :

# వెలిచాలదే విజయం

## ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి • ఆగస్టులోపు రూ.రెండు లక్షల రుణమాఫీ

### స్వరాష్ట్రంలో లబ్ధిపొందింది కేవలం కల్వకుంట్ల కుటుంబమే • ముస్తాబాద్ రోడ్డు షోలో మంత్రి పొన్నం ప్రభాకర్



**ముస్తాబాద్ (జనంసాక్షి):** ముస్తాబాద్ మండల కేంద్రంలో లోని ప్రధాన కూడా గల రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఏర్పాటుచేసిన రోడ్డు షోలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం కోసం మన అందరి మద్దతుతో మన ముందుకు వచ్చిన నిస్వార్థ నాయకుడు ప్రజా సేవకుడు కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి విలిచాల రాజేంద్రరావును బంపర్ మెజార్టీతో గెలిపించాలి, చేయి గుర్తుకు ఓటేసి బంపర్ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్క గ్రామాలపై పట్టు కలిగిన నాయకుడు ప్రతి ఒక్క సమస్యలు తెలిసనవాడని అన్నారు.ముస్తాబాద్ మండలంలో అభివృద్ధి చెందిందంటే ఆ బిఆర్ఎస్ నలుగురు వ్యక్తులే అభివృద్ధి చెందారని అన్నారు. మొదటినుండి తెలంగాణ ఉద్యమంలో కష్టపడి దెబ్బలవడి అరెస్టు అయింది కార్యకర్తలని పార్లమెంట్లో ఎంపీగా ఉన్నప్పుడు నాపై తెలంగాణ కోసం మాట్లాడితే దాడి చేయడం జరిగిందన్నారు. 10 సంవత్సరాలలో కల్వకుంట్ల కుటుంబం మాత్రమేలబ్ధి పొందిందన్నారు. ఉపాదామి పని రోజులు పెంచలేదు. రైతుల రుణమాఫీ చేయలేదు కాంగ్రెస్ గెలిచిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు లోపు మాపి చేస్తాం మహిళలకు పింఛన్ అందిస్తాం విద్యార్థులు కలిగిన యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు అందిస్తామన్నారు.వెలిశాల రాజేందర్ మాట్లాడుతూ, ఎంపీగా నాకు ఒక అవకాశం ఇవ్వాలని ముస్తాబాద్ మండలాన్ని అభివృద్ధి చెందేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, కన్వీనేని చక్రధర్ రెడ్డి, అనమేని శ్రీనివాసరావు, జెడ్పిటిసి గుండనీ నరసయ్య, మాజీ జెడ్పిటిసి యాదగిరి గౌడ్, మాజీ సర్పంచి వో రగంటి తిరుపతి,ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ ,మాజీ ఎంపీటీసీ గజ్జల రాజు, పెద్దిగారి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**పొన్నం సమక్షంలో చేరికలు**

ముస్తాబాద్ మండల కేంద్రంలోని రోడ్ షో కార్యక్రమంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మండల కో ఆప్షన్ సాదుల్ పప్పా కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు ఆయనతోపాటు గోపాలపల్లి సర్పంచి జగ్గా నరేష్, ఎంపీటీసీ దుబ్బాక స్వేచ్ఛ,

మిగతా 2లో..

కవాతు..



## బోధన్‌లో ప్రత్యేక పోలీసు బలగాల కవాతు

పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా సీపీ ఆదేశాల మేరకు సోమవారం బోధన ఎసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాల కవాతును నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన కవాతు సమస్యా త్మక ప్రాంతాల కుండా ప్రత్యేక పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోధన ఎసిపి శ్రీనివాస్, పట్టణ సీఐ సంద్ర వీరయ్య, ఎస్సైలు ప్రత్యేక బలగాల పోలీసులు పాల్గొన్నారు

బోధన్(జనంసాక్షి) :





## ఘనంగా పెద్దమ్మతల్లి పట్నాలు

### పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం, బండి సంజయ్

**చొప్పదండి(జనంసాక్షి):** మండల కేంద్రంలోని ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి పట్నాల లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యములు వేర్వేరుగా పాల్గొని అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ముందుగా దేవాలయానికి విచ్చేసిన బండి సంజయ్ కుమార్, మేడిపల్లి సత్యములకు కి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో స్వాగతం పలికి అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ –భూమారెడ్డి,

మిగతా 2లో..

## రోడ్లపై ధాన్యం కుప్పలతో ప్రమాదాలు

### అలా చేసే రైతులపై చట్టరీత్యా చర్యలు :ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి



**కోనరావుపేట(జనంసాక్షి):** రోడ్లపై ధాన్యం కుప్పలుగా పోయడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, కాబట్టి అలా చేసే రైతులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మండల ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు. కొండాపూర్, నిమ్మపల్లి రోడ్లపై ధాన్యం పోసిన రైతులకు సూచనలు చేశారు. రోడ్లపై ధాన్యంపోయకుండాజాగ్రత్తలుపాటించాలన్నారు

## స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

### జీఎం చింతల శ్రీనివాస్..



గోదావరిఖని(జనంసాక్షి) :నిరుద్యోగ యువతి, యువకులు 'స్కిల్ డెవలప్మెంట్ ఉచిత కోచింగ్'ను తప్పని సరిగా సద్వినియోగం చేసుకోవాలని ఆర్.జి.1 ఏరియా జియం చింతల శ్రీనివాస్ సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో "స్కిల్ డెవలప్మెంట్" కోర్సులపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన అర్హత

మిగతా 2లో..

## 'బెల్ట్'తీస్తాం

### నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు :డిఎస్పీ నాగేంద్రచారి



**వేములవాడ (జనంసాక్షి)**

నిబంధనలకు విరుద్ధంగా వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాప్ నిర్వహించే వారికి మందు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవనీ వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి అన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో ,పట్టణాల్లో ఉన్న బెల్ట్ షాప్

మిగతా 2లో..

## రక్తదానానికి ముందుకు రావాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ పిలుపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 29 (జనంసాక్షి)**

ఒకరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానమని, ఆరోగ్యవంతులైన వ్యక్తులు ముందుకు వచ్చి రక్తదానం చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. వైద్య ఆరోగ్య , పశు సంవర్ధక, రెడ్ క్రాస్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ లోని వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కామారెడ్డి ప్రజలు మానవతా హృదయులని, ఏ సమయంలోనైనా రక్తదానానికి ముందుకురావడం ముదావహామని అన్నారు. కుల,మత తారతమ్యాలు లేకుండా ఆరోగ్యవంతులైన వ్యక్తులు ఎవరైనా ప్రతి మూడు నెలలకొకసారి రక్తదానం చేయవచ్చని, సమాజ శ్రేయస్సు కోరి నిస్వార్థంగా



ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల బలహీనులు కారని, గుండె జబ్బులు, క్యాన్సర్, కొలెస్ట్రాల్ వంటి జబ్బులు కూడా దరిచేరవని ఆరోగ్య సంస్థ తెలిపిందని కలెక్టర్ అన్నారు. ఆపద సమయంలో రక్తం లభించక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు రక్తం ఇవ్వాలని రక్తం ఇప్పించుటకు ప్రోత్సహించాలని చెప్పారు. తల సేమియా తో బాధపడుతున్న, డెంగ్యూ వల్ల ప్లేట్ లెట్స్ పడిపోతున్న వ్యక్తులకు, ప్రమాదాలలో గాయపడిన వారికి రక్తం ఎక్కించవలసి ఉంటుందని,జిల్లాలో రక్తం నిల్వలు ఉంటె వారి ప్రాణాలను కాపాడుకోగలుగుతున్నామని అందుకే జిల్లాలో విస్తృతంగా రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని స్లపందన బాగున్నది అన్నారు. ఉద్యోగులు కూడా షెడ్యూల్డ్ ప్రకరాం ప్రతి నెలా

మిగతా 2లో..



## ఖబడ్దార్.. రాజేందర్

**బోయిన్‌పల్లి (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ బోయిన్ పల్లి మండల శాఖ అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు.రవీందర్ రెడ్డీ మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రోజున బోయిన్ పెల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సభ లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావ్ మాట్లాడుతూ బండి సంజయ్ ఏమి చేసినాడు అని అడుగుతావా బండి సంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియెజకవర్గానికి అనేక నిధులు తీసుకొని వచ్చిన ఘనత దక్కుతుందన్నారు. జువ్వెంతుల శ్రీనివాస్ రెడ్డి, రాజురి కిరణ్,జంగిడి తిరుపతి, మంద రవి, నక్క అంజి, నక్క సాయి కృష్ణ,కళ్యాణం ఆనీల్ పాల్గొన్నారు

## కాంగ్రెస్‌లోకి పలువురి చేరికలు

కమాన్ పూర్, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలానికి విచ్చేసిన దుద్దిళ్ళ శ్రీను బాబు కి కమాన్ పూర్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి శ్రీను బాబు,ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి కృష్ణ పార్టీలోకి ఆహ్వానించారు. పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ గెలుపునకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు
ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దుద్దిళ్ల శ్రీనుబాబు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి కృషి



వేములవాడ గ్రామీణం, ఏప్రిల్ 29 (జనంసాక్షి): రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం ఎంపీపీఎస్ ఎన్గల్ ఉపాధ్యాయులు అక్కనపల్లి యాదగిరి ఇంపాక్ట్ ఫౌండేషన్ ద్వారా 'సర్టిఫికెట్ ఫైడ్ మోటివేషనల్ ట్రైనర్'శిక్షణ పూర్తిచేసుకుని పత్రాన్ని అందుకున్నట్లు ఆయన తెలిపారు. జూమ్ మీటింగ్ ద్వారా నెలరోజుల ట్రైనింగ్ లో భాగంగా కమ్యూనికేషన్, నైపుణ్యాల గురించి ఇంపాక్ట్ ట్రైనింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట్రావు పర్యవేక్షణలో శిక్షణ తీసుకోవడం జరిగిందన్నారు. అనంతరం వెంకట్రావు మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ వివిధ విద్యాసంస్థలలో ప్రేరణ తరగతులు నిర్వహించి విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసాభివృద్ధికి తోడ్పడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోటివేషనల్ ట్రైనర్స్ కూతాడి తిరుపతి, పిన్నం రవి, సాయిబాబా, బోండ్ల రాజేందర్, సాయి పవన్ రెడ్డి, చారి తదితరులు పాల్గొన్నారు

## బిజెపి ఇంటింటి ప్రచారం

**వేములవాడ గ్రామీణ (జనంసాక్షి):** మరోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలంటూ వేములవాడ గ్రామీణ బిజెపి అధ్యక్షులు జక్కుల తిరుపతి, గ్రామీణ ఎంపిపి బండ మల్లేశం ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో సోమవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ప్రపంచ దేశాల్లో భారత్ ను అగ్రగామిగా చేసే సత్తా నరేంద్ర మోడీకి ఉందని, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం బండి సంజయ్ గెలిచాకే అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. కరీంనగర్ ఎంపీగా భాజపా అభ్యర్థి బండి సంజయ్‌ని గెలిపించాలని వారు కోరారు.

## అసత్యపు ఆరోపణలు సరికాదు

**కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షురాలు గోవిందుల పద్మా ఆనంద్**

ముత్తారం( జనంసాక్షి ) కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల్లోనే మంథని ప్రాంతానికి చెందిన శాసనసభ్యుడు ప్రస్తుత రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై సోషల్ మీడియా వేది కగా బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన వ్యక్తులు అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రచారం చేస్తున్నారని, మరోసా రి ఇలాంటి అసత్యపు ఆరోపణలతో ప్రచారాలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ మహిళా మండల అధ్యక్షుం కాలు గోవిందుల పద్మా ఆనంద్ అన్నారు. ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ సమీపంలోని బహుగుళ్ల గేటు వద్ద వద్ద వారు విలేకరులతో సోమవారం రోజున వారు మాట్లాడారు ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబు అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన కృషి వల్లనే బహుగుళ్ల గుట్టకు రహదారి నిర్మాణం కోసం కేంద్రం ద్వారా నిధులు మంజూరు అయ్యాయని, అయితే అప్పుడు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం, స్థానిక చేతగాని ప్రజా ప్రతినిధుల వల్ల నిధులు తిరిగి వెనక్కి పోయాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక



కొన్ని నెలలకే మంత్రి శ్రీధర్ బాబు మళ్లీ నిధులను రప్పించి, బహుగుళ్ల గుట్టకు రహదారి నిర్మాణం చేయించారని అన్నారు. అటువంటి మంత్రి శ్రీధ ర్ బాబుపై బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన కొందరు వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా అసత్యపు ప్రచారాల కు దిగుతున్నారని, మరోసారి ఇలాంటి ప్రచారాలకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, మాజీ ఎంపీపీ గొర్ల రాజయ్య, మాజీ సర్పంచ్ మెడగోని సతీష్, మాజీ వార్డ్ సభ్యులు దొంతుల రాకేష్, యూత్ అధ్యక్షులు కలవేన దేవరాజ్, సీనియర్ నాయకులు దుండే రాజేశం, భక్కతట్ల రామ్మూర్తి, బొడ్డు రవీందర్, గొర్ల స్వామి, కిలిషెట్టి తిరుపతి, చిలువేరి లక్ష్మణ్, మ డ్డి రవి, దుండే రాజేందర్ పాల్గొన్నారు.



## ఎండల నుంచి ఉపశమనం

**మజ్జిగ పంపిణీ**

**సుల్తానాబాద్(జనంసాక్షి) :** సోమవారం సుల్తానాబాద్ మండల కేంద్రము లో అంబేద్కర్ చౌరస్తాలో సాయంత్రం మజ్జిగ పంపిణీ, చలివెంద్రం ప్రారంభించడం జరిగిందని, ఎండల వేడి పెరిగిన క్రమంలో ప్రయాణికులకు కొంత ఉపశమనం కోసం మజ్జిగ పంపిణీ , చలివేంద్రం ప్రతిరోజు ఉంటుందని తాళ్లపల్లిమనోజ్ గౌడ్ అన్నారుకౌన్సిలర్ నిషాద్ రఫీక్ , తుమ్మ రాజు కుమార్, జూపాక కుమారస్వామి, మధు, రమేష్, నాంపల్లి, ఆసరి రమేష్, పొన్నాల ఆంజనేయులు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన



పెద్దపల్లి,ఏప్రిల్ 29(జనంసాక్షి) : పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామంలో ఉపాది హామీ కూలీలకు మహిళా చట్టాలపై మహిళ సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం జెండర్ స్పెషలిస్ట్ స్వప్న అవగాహన కల్పించారు.బేటీ బచావో, బేటీ పడావో గురించి, మహిళల హక్కులు, చట్టాలపై, అత్యవసర సమయంలో సంప్రదించవలసిన హెల్ప్ లైన్ నెంబర్స్, సఖీ కేంద్రం సేవలు, లేబర్ కార్డు ప్రాధాన్యత, సుకన్య సమృద్ధి యోజన వంటి కేంద్ర రాష్ట్ర పథకాలపై, ప్రమాద భీమా గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో భోజన్నపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి దివ్య, కూలీలు, తదితరులు పాల్గొన్నారు.



## ఓబీసీ మోర్చా సామాజిక సమ్మేళనం

పెద్దపల్లి(జనంసాక్షి): జిల్లా కేంద్రంలో సోమవారం బిజెపి ఓబీసీ నోచా ఆధ్వర్యంలో బిసి సామాజిక సమ్మేళనం నిర్వహించడం జరిగింది.ఈ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా బిజెపి ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు. పార్లమెంట్ ప్రబారి నరేందర్ రెడ్డి పార్లమెంట్ కోఆర్డినేటర్ సుహాసిని రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజేగొని ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి తాత రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్వతాలు రామగుండం బిజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణి ,పార్లమెంట్ కో కన్వీనర్ గుండమైన లక్ష్మణ్ యాదవ్,బిజెపి అసెంబ్లీ కన్వినర్ దాడి సంతోష్యాదవ్ ,తంగేడ రాజేశ్వరరావు పోల్సాని సంపత్ రావు సోమారపు లావణ్య ,ధర్మపురి పెల్లి రవీందర్, మండల అధ్యక్షులు, కార్యకర్తలు ,నాయకులు పాల్గొన్నారు.

## కొంకటి లింగమూర్తిని భారీ మెజార్టీతో గెలిపించాలి

పెద్దపల్లి,ఏప్రిల్ 29(జనంసాక్షి) : పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ మాదిగ జాతికే ఇవ్వాలని మీరు చేసిన పోరాట స్ఫూర్తికి శిరస్సు వంచి నేను మీకు నమస్కరిస్తున్నాను అని రేణిగుంట సతీష్ సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వృధా కాదు మీ పో రాటం మీ పోరాటం రాబోయే కాలంలో మన కుల బాంధవులకు ఎందరికో స్ఫూర్తి మాదిగలంతా ఐక్యంగా ఉండి ఎలక్షన్లలో మన జాతి బిడ్డనైన కొంకటి లింగమూర్తికి ఓటు వేసి గెలిపించగలరని కోరారు.



## సమ్మర్ క్రీడా కోచింగ్ క్యాంప్

**- డి.వై.ఎస్. ఓ. సురేష్**

పెద్దపల్లి,ఏప్రిల్ 29(జనంసాక్షి) : స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో గ్రామాలలో సమ్మర్ క్రీడా కోచింగ్ క్యాంప్ లను నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడశాఖ అధికారి ఏ.సురేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మే 1 నుండి మే 31 వరకు ఉదయం, సాయంత్రం నెల రోజుల పాటు డి.రమేష్ కోచ్ సమక్షంలో రేగడి మద్దికుంట లో టెన్నికాయిట్, వి.సురేందర్ ఆధ్వర్యంలో రాఘవపూర్ లో హ్యాండ్ బాల్, ఏ.దుర్గాప్రసాద్



ఆధ్వర్యంలో వెన్నంపల్లిలో బాక్సింగ్, ఎం రాజు ఆధ్వర్యంలో అప్పన్నపేటలో వాలీబాల్,బి సతీష్ ఆధ్వర్యంలో జూలపల్లిలో వాలీబాల్, డి.రాజు ఆధ్వర్యంలో కాల్వ శ్రీరాంపూర్ లో ఖో ఖో, టి.కుమార్ ఆధ్వర్యంలో బొంపల్లిలో వాలీబాల్ , జే శ్రీవిష్ణు ఆధ్వర్యంలో కనగర్తిలో అథ్లెటిక్స్ ,ఎం.కొమురయ్య ఆధ్వర్యంలో నందిమేడారంలో వాలీబాల్, ఎండి అస్లాం కోచ్ ఆధ్వర్యంలో గర్రెపల్లిలో వాలీబాల్ క్రీడలలో శిక్షణ అందించనున్నట్లు ఏ. సురేష్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా పెద్దమ్మతల్లి పట్నాలు

నా యకులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ,ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, పెరుమండ్ల గంగయ్య ,కొట్టి అశోక్, మునిగాల సుధాకర్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బినవేని వెంకటేశం, పిట్టల వెంకటేష్, బీజేపీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్, చేపూరి సత్యనారాయణ, పెరుక శ్రావణ్, రాజన్నల రాజు, మంద శ్రీరామ్, మంద అంజయ్య ,చిల్ల శ్రావణ్ ఎలిగేటి వికాస్, ఉత్లర్ల సందీప్, చల్ల అనూష్, జీట్ట కుమార్, తాడురి రామక్రిష్ణ, సమరసింహారెడ్డి రెడ్డి,సుధాకర్, గుండేటి శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి..

గల నిరుద్యోగుల యువతి, యువకుల నుండి దరఖాస్తులను కోరుతున్నామన్నారు.సింగరేణి పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొత్తం 38 వృత్తి కోర్సులలో శిక్షణ ఇవ్వబడునని,రామగుండం-1,2,3 ఏరియాలకు చెందిన 18 నుండి 42 ఏళ్ల వయసున్న యువతి యువకులు తమ దరఖాస్తులను మీ సేవ లేదా ఆన్ లైన్ ద్వారా అప్లై చేసిన హార్డు కాపీలను ఎంవీటీసీ నందు తేది.30.04.2024 సాయంత్రంలోపు నేరుగా సమర్పించాలని తెలియజేశారు.

## వెలిచాలదే విజయం

కేకే మహేందర్ రెడ్డి , కనిమేని చక్రధర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో జైన్ కావడం జరిగింది, ఈ సందర్భంగా సాదులపప్ప మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో మొదటి నుండి ప్రాణాన్ని త్యాగం చేసి అప్పులపాలై తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించాను, టిఆర్ఎస్ ప్రభుత్వంలో మైనార్టీల గాని ఎస్సీ ఎస్టీ బీసీ నాయకులకు సరైన గౌరవం ఇవ్వడం లేదు అన్నారు

## రక్తదానానికి ముందుకు రావాలి

రక్తదానం చేయుటకు ముందుకు రావడం సంతోషకరమని అన్నారు. ఈ శిబిరంలో 56 మంది పశు సంవర్ధక శాఖా సిబ్బంది, గోపాల మిత్రులు, 25 మంది వైడ్ సిబ్బంది, 12 మంది రైతులు రక్త దానం చేశారు. కాగా వివిధ ఆరోగ్య కారణాల రీత్యా 16 మంది నుండి రక్తం సేకరించలేదని అన్నారు. రక్తదానం చేసిన వారిని ప్రశంసిస్తూ పండ్లు,బిస్కట్లు,బట్టర్ మిల్క్ వంటిని అందించారు. కామారెడ్డి, బాన్సువాడ వైద్య సాంకేతిక సిబ్బంది దాతల నుండి రక్తం సేకరించారు. వారికి డెమో వేణుగోపాల్ భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య వైద్య ఆరోగ్య శాఖాధికారి లక్ష్మణ్ సింగ్, జిల్లా పశు సంవర్ధక అధికారి సింహ రావు, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ రాజన్న, కార్యదర్శులు రఘు కుమార్, నర్సింహం, డా. సంజయ్, డా. శ్రీనివాస్, డా. దేవేందర్, డా. శ్రేష, పోచయ్య, కిషోర్, ప్రోగ్రామ్ అధికారి రాధికా, డిపిఎం సుధాకర్, గోపాల మిత్రులు కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మే డే పోస్టర్ ఆవిష్కరణ

**కోనరావుపేట(జనంసాక్షి):** కోనరావుపేట మండలంలో 138వ ఏఐటియుసి ఆధ్వర్యంలో సుతారి సంఘం కార్మికులతో మేడే పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు భవన నిర్మాణ కార్మిక సంఘం సితార సంఘం ప్రెసిడెంట్ అధ్యక్షు బైండ్ల శీను కార్యదర్శి బొల్లె బాబు తైదల చంద్రయ్య భద్ర ఆనంద్ తాటకారుల రవి తమ్మిశెట్టి హజరత్ బొల్లె దేవయ్య దొబ్బల గంగారం తైదల మైసయ్య టాటా కార్ల చంద్రమోహయిలే తదితరు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు



# మేడే జయప్రదం చేయండి

## వేల్పుల కుమారస్వామి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు




**సుల్తానాబాద్,ఏప్రిల్ 29(జనంసాక్షి)** : సోమవారం సీఐటీయూ అను బంధ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం సుల్తానాబాద్ లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకం కండి అంటూ పిలుపునిచ్చి అమరులైన కార్మికుల స్ఫూర్తితో ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం మేడే జరుపుకుంటుందనీ అన్నారు. 1886 చికాగో నగరంలో హే మార్కెట్ లో కార్మికులు చిందించిన రక్తం లోంచి పుట్టిందే ఎర్ర జెండా అన్నారు.ఆనాడు 8 గంటల పని దినం కోసం మహత్తర పోరాటం జరిగి హక్కును సాధించుకుంటే నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధా నాలు అవలంబిస్తూ పెట్టుబడి దారులకు ఊడిగం చేస్తున్నారని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాన్ని కార్పొరేట్ వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారని అన్నారు. అంతటితో ఆగక కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కూడా పెట్టుబడిదారులకు కారు చౌకగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అమ్ముతుందని అన్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ వస్తుందని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలు, పరిశ్రమలు మొత్తం అమ్ముతున్నారు .దీంతో కార్మికులకు ఉపాధి అవకాశాలు కోల్పోవాల్సి వస్తుంది అన్నారు. అంతే కాకుండా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని పోరాడుతుంటే రోజుకు కేవలం 178 రూపాయలు ఉంటే సరిపోతుందని చట్టం చేయడం సిగ్గుచేటని అన్నారు. 2019 నూతన మోటార్ వాహన చట్టం తీసుకువచ్చి రవాణా రంగ కార్మికులను నట్టేట ముంచడానికి మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలో కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వంను ఓడిస్తెనే కార్మికులకు మనుగడ ఉంటుందని అన్నారు.ఈ మేడే స్ఫూర్తితో కార్మికుల హక్కులను తాకట్టు పెడుతున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందని అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వంను గద్దె దించుతెనే కార్మికులకు మనుగడ ఉంటుందని అన్నారు. మేడే సందర్భంగా అన్ని కార్మిక అడ్డాల్లో జెండాలు ఎగుర వేయాలని పిలుపుంచ్చారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఉపేందర్. చిరంజీవి. సంపత్. లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు పోగుల తిరుపతి. సంపత్. మాతంగి శంకర్. శీను. గణేష్.మంజూర్. మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా ప్రధానమంత్రి మోదీ బి మల్లేష్



**బోధన్, ఏప్రిల్ 29 ( జనంసాక్షి ) :** లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, ఆర్ఎస్ఎస్, ఎన్డిఏ శక్తులను ఓడించాలంటూ సోమవారం బోధ న్ పట్టణంలోని తట్టికోటలో సీ పీ ఐ (ఎం-ఎల్ ) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ ఆధ్వ ర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎన్ని కల ప్రచార సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీ పీ ఐ (ఎం-ఎల్ ) మాస్ లైన్ (ప్రజా పంథా) బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి బి. మల్లేష్ మాట్లాడుతూ, ప్రపం చంలోనే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని ప్రపంచ మేధావి డా.బి ఆర్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం ప్రకారం దేశంలోనే అన్ని జాతుల,మతాల, విభిన్న సంస్కృతుల వారు కలిసిమెలిసి సమై క్యతతో కొనసాగుతున్నదని ప్రపంచం మొ త్తం ఇప్పటివరకు కొనియాడుతుంటే, 201 4లో బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి మైనార్టీలు అంటూ క్రిస్టియన్లు అం టూ ముస్లింలు అంటూ దేశ ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాడని, దేశ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా మోదీ విధానాలు కొనసాగుతున్నాయని అందుకే బీజేపీని ఓడించాలని బి మల్లేష్ పిలుపునిచ్చారు. దేశంలో కష్టించే రైతులు,కార్మికులు కష్టానికి తగ్గ ప్రతిఫలం దక్కక బాధపడుతుంటే , వీరి కష్టాన్ని దోచుకునే బడాబాబులు, కార్పొరేట్ శక్తులు మాత్రము కోట్లకు పడగలెత ్తుతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిని ప్రశ్నిస్తున్న విద్యావంతులు, మేధావులను, ప్రగతిశీల భావాలు కలిగిన వారిని అణచి వేతకు గురి చేస్తున్నారని అందుకే ఈసారి జరిగే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయవద్దని ప్రజలకు పిలుపునిస్తున్నామని బి. మల్లేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండల కార్యదర్శి పడాల శంకర్, సహాయ కార్యదర్శి సుల్తాన్ సాయిలు, ప్రగతిశీల మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు బి. నాగమణి, అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి జి. సీతారాం, ధ్యాకం. పోశెట్టి, అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నాయకులు ఎస్. బాలయ్య, చాపల లక్ష్మణ్, రాజు, శంకర్, అరుణ, కవిత, లక్ష్మణ్, శంకర్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్చందర్ రావు రాజీనామా

### మాజీ ఎమ్మెల్యే దాసరి తీరుపై సంచలన ఆరోపణలు

### కార్యకర్తలను పట్టించుకోవడం లేదంటూ ఆవేదన

### అన్ని తానై వ్యవహరించడం సరికాదంటూ సూచన

### కాంగ్రెస్ పార్టీలో చేరుతారు అంటూ ఊహాగానాలు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 29(జనంసాక్షి) :** బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గత పది సంవత్సరాలుగా పార్టీకి సేవలు అందించిన సీనియర్ నేత పురం ప్రేమ్ చందర్ రావు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తీరు నచ్చకనే పార్టీ వీడుతున్నట్లు సంచలన ఆరోపణలు చేశారు. పార్టీలో కార్యకర్తలను పట్టించుకోని దాసరి మనోహర్ రెడ్డి గత పది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉండి కూడా అన్ని తానై వ్యవహరిస్తున్న తీరు నాయకులను కార్యకర్తలను ఇబ్బందులకు గుం య్యారని పేర్కొ న్నారు. ఏ నాయకుడైనా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేస్తారు. కానీ దాసరి మనోహర్ రెడ్డి మాత్రం సొంత కార్యకర్తలును సైతం పట్టించుకోక కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీశారని ప్రేమ్ చందర్రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి నాయకుడిని నా రాజకీయ జీవితంలో ఎప్పుడూ చూడలేదని ఆరోపించారు. నటనకు ఎక్కువ ప్రాధాన్యత నిచ్చే దాసరి మనోహర్ రెడ్డి లాంటి నాయకులతో పార్టీ ప్రతిష్ట దిగజారడమే కాకుండా కార్యకర్తలు దిక్కులేని వారయ్యారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా కార్యకర్తలను నాయకులను గుర్తించే నాయకునికి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. కాగా పురం ప్రేమ్ చందర్ రావు మంత్రి శ్రీధర్ బాబు తో మంచి సంబంధాలు కలిగి ఉన్నారన్న పేరు ఉండడంతో కాంగ్రెస్ పార్టీలో చేరుతారు అన్న ఊహాగానాలు వినపడుతున్నాయి.

## భూపతిపూర్ గ్రామంలో బిజెపి ఇంటింటి ప్రచారం



**సుల్తానాబాద్,ఏప్రిల్ 29(జనంసాక్షి) :** మండలంలోని భూపతిపూర్ గ్రామంలో సోమవారం భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ పిలుపు మేరకు భూపతిపూర్ లో బూత్ నంబర్ 214 బూత్ అధ్యక్షులు రమేష్ సుల్తానాబాద్ ఓబిసి మోర్చా అ ధ్యక్షులు వడ్లకొండ మహేష్ గౌడ్ ఆధ్వ ర్యంలో బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ సుఅధిక మెజారిటీతో పెద్దపల్లి ఎంపీగా గెలిపి ంచాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ దేశానికి చేసిన సేవలను, కేంద్రం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కరపత్రాల ద్వారా ప్రజలకు తెలపడం జరిగింది. మూడవ సారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని . బిజెపి కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దెల రాజు బూత్ ఏజెంట్ పోచంపల్లి సంతోష్ శ్రావణ్ తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబం, ఏఆర్పీ క్యాంపు గ్రామాలలో కాంగ్రెస్ ప్రచారం

**ఎడపల్లి, ఏప్రిల్ 29 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండలం అంబం( వై), ఏఆర్పి క్యాంప్ గ్రామాలలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం ప్రచారాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో మండలంలోని అంబం ఏఆర్పి క్యాంపు గ్రామాలలోని ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ సర్కార్ హయాంలో అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తాడని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. మండల పార్టీ అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు తో పాటు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు లింగం, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మాణిక్ రజిత యాదవ్, కాంగ్రెస్ నాయకులు పాల్ద భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య యాదవ్, ప్రమీలతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మాదిగల మద్దతు వంశీకృష్ణ కే



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని మాదిగల మద్దతు గడ్డం వంశీకృష్ణ కే ఉంటుందని మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ, నియోజకవర్గ ముఖ్య నాయకులు తోకల మల్లేష్ మాదిగ తెలిపారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. మంత్రి శ్రీధర్ బాబు పిలుపు మేరకు మాదిగ కులస్తులు అందరము గడ్డం వంశీకృష్ణ కు మద్దతు ఇస్తున్నామని వారు పేర్కొన్నారు. ఎంపీగా గడ్డం వంశీకృష్ణ గెలిస్తే నియోజకవర్గానికి ఒక అంబేద్కర్ భవనం నిర్మాణం చేస్తారని, లేదర్ పార్క్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు 1000 మందికి ఉపాధి కల్పిస్తారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్ మాదిగ, జిల్లా కన్వీనర్ కండె కుమారస్వామి మాదిగ, నియోజకవర్గ ముఖ్య నాయకుడు మంథని కర్ణ కృష్ణ, నాయకులు కాసిపేట సాంబయ్య, రోడ్డ లింగయ్య, గాడెపు బానేష్, రోడ్డ రాజేశ్వరరావు, జాడి జంపన్న, రేగుంట లింగయ్య, కాసిపేట ప్రశాంత్, గాడెపు మనోజ్ లు పాల్గొన్నారు.

# 60 వేల టన్నుల దాన్యం కొనుగోళ్లు

## అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్



**కమాన్ పూర్, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లాలో రబీ సీజన్లో 3లక్షల టన్నుల వరి దాన్యం కొనుగోలు చేసేందుకు అంచనా వేయడం జరిగిందని ఇప్పటి వరకు 60 వేల టన్నుల దాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని గుండారంలోని పి. ఏ. సి. ఎస్, కమాన్ పూర్ మండల కేంద్రాలోని సెర్ఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను, రామగిరి మండలంలోని నాగపల్లి, లద్నాపూర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో వరి దాన్యం విక్రయాలు, హమాలీల సంఖ్య, అక్కడి కేంద్రాలోని పరిస్థితులు, కాంటాలా నిర్వాహణ ఏ సమయాల్లో నిర్వహిస్తున్నారు, రిజిస్టర్ ల నిర్వాహణ తీరులను పరిశీలించడంతో పాటు సిబ్బంది నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ.. రైతులు పండించిన వరి దాన్యం కొనుగోళ్లులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవడం జరుగుతదన్నారు. ప్రతి నిత్యం జిల్లాలోని వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షస్తూ.. అక్కడ ఏమైనా సమస్యలు ఉన్నాయా.. అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు పండించిన వరి దాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. దాన్యం విక్రయించిన రైతులకు డబ్బులు కూడ వారి ఖాతాల్లో ఆలస్యం జరగకుండా జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తహసీల్దార్ ఆరిపోద్దీన్, డిప్యుటీ తహసీల్దార్ సూదాటి కోటేశ్వర్ రావు, ఆర్. ఐ సముదాని, ఏపిఎం శైలజా శాంతి, పి. ఏ. సి. ఎస్ కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్, సి సి శ్రీనివాస్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యలు తెలుసుకున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మండలం గుంజపడుగు గ్రామం లో ఉపాధి హామీ కూలీలను బీజేపీ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి గారు, కలసి వారి సమస్య లను అడిగి తెలుసుకోని గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఉపాధి హామీ, రోడ్లు గ్రామ పంచాయతీ భవనాలు, మరుగుదొడ్లు, స్మశాన వాటికలు, పల్లె పకృతి వనాలు, అన్ని కేంద్ర ప్రభుత్వ నిదులే అని, గ్రామాలు మరింతగా అభివృద్ధి చెందాలంటే మోడీ ప్రభుత్వం మళ్ళీ రావాలి, రాష్ట్ర ప్రభుత్వం జుట హామీలతో అధికారం లోకి వచ్చింది, 100 రోజులు దాటినా ఇచ్చిన హామీలు పూర్తి స్థాయి లో అమలు చేయలేదు, దేశం కోసం, ధర్మం కోసం బీజేపీ కి ఓటు వేయండి, బీజేపీ పార్టీతోనే దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఎంపీ అభ్యర్థి గోమాసే శ్రీనివాస్ మాట్లాడుతూ...బడుగు, బలహీన వర్గాల బ్రతుకులు మారాలంటే, సమూచిత స్థానం దక్కలంటే బీజేపీ ప్రభుత్వం మళ్ళీ రావాలి, పేద కుటుంబ నుండి వచ్చిన నన్ను గెలిపించండి, ధనవంతుల, కుటుంబ రాజకీయలు చరమగీతం పాడాలి, బీజేపీ అధికారం లోకి రాకుండా కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసిన అంతిమ విజయం మనదే అన్నారు. ఈకార్యక్రమంలో...ఎస్ స్సి మోర్చా రాష్ట్ర నాయకులు కాసిపేట శివాజీ,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బండి దేవేందర్, మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ ,జిల్లా సీనియర్ నాయకులు చిదురాళ్ల మధుకర్ రెడ్డి, నరమల్ల కృష్ణ, మండల నాయకులు రేపాక శంకర్, ఎల్కా సదానందం, బొసెల్లి మౌనిక, విష్ణువర్ధన్, తిరుపతి ,సదానందం, కొమురయ్య ,శంకర్, మల్లేశ్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో బోయినపల్లి వినోద్ కుమార్ ఘన స్వాగతం పలికిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



**జమ్మికుంట, ఏప్రిల్ 29 (జనవరి సాక్షి):** బి ఆర్ ఎస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ తో పాటు హుజు రాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ఈ సోమ వారం రోజున హుజు రా బాద్ నియోజక వర్గం కమ లాపూర్ మండలం పరిది ,లోని గోపాలపూర్ (బత్తినివానిపల్లి) హనుమాన్ దేవాలయంలొ ప్రత్యేక పూజలు చేసి అక్కడి నుండి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం చేయుటకు ప్రారంభోత్సవం కొరకు జమ్మికుంట నుండి వెళ్తున్నా సంధర్భంగా వారికి కాకతీయ బిల్డింగ్ హనుమాన్ దేవాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నాయకులు పూలదండలతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావుతో పాటు కెడిసిసి వైస్ చైర్మన్ పింగిలి రమేష్ , పి ఏ సి ఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ , బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్, వార్డు కౌన్సిలర్,వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల అమల్లో కాంగ్రెస్ విఫలం

## నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్లహరి శంకర్



**(జనంసాక్షి) :** ఆరు గ్యారెంటీలను అమలు చేయుటలో కాంగ్రెస్ విఫలమైందని, అభివృద్ధికి నిధులు తేలేని అసమర్థ ఎంపీ బండి సంజయ్ అని నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ విమర్శించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపిలకు కర్రు కాల్చి వాత పెట్టేందుకు కరీంనగర్ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కరీంనగర్లో బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ కు మద్దతుగా నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చల్ల హరిశంకర్ డివిజన్ ల్లో ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ , బిజెపిల వైఫల్యాన్ని ఎండగడుతూ వినోద్ కుమార్ చేసిన అభివృద్ధి పనులను వివరించారు. నగరంలోని 37,55 వ డివిజన్ లలో నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మరోసారి అభివృద్ధికి పట్టం కట్టాలని బిఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ కే ఓటు వేసి బారి మెజార్టీ తో గెలిపించాలని కోరారు. వినోద్ కుమార్ తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమని కరీంనగర్ కు స్మార్ట్ సిటీ జాతీయ రహదారులు రైల్వే లైన్లు తెచ్చిన ఘనత వినోద్ కుమార్ దన్నారు.ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అరె రవి గౌడ్, 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చాడ రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక



**వీణవంక ఏప్రిల్ 29 (జనం సాక్షి)**వీణవంక మండలంలోని వల్బాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు చాడ రాజేందర్ రెడ్డి. గత తెలంగాణ ఉద్యమం నుండి అహర్నిశలు బిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వ్యక్తి సోమవారం కాంగ్రెస్ పార్టీ హుజు రాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆధ్వర్యంలో వారి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వీరి వెంట మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి.వల్బాపూర్ ఎంపీటీసీ జీడి ధవేందర్.నాయకులు పోరెడ్డి తిరుపతి రెడ్డి.కాల్వల సదాశివరెడ్డి. గట్టయ్య. కామిడీ శ్రీపతి రెడ్డి.నాయకులు తదితరులు పాల్గొన్నారు

# చల్లూరు లో వేసవి దాహం తీర్చడానికి చలివేంద్ర ఏర్పాటు

## సొంత ఖర్చులతో రిఫ్రిజిరేటర్ ఏర్పాటు చేసిన సేవ తత్పరుడు ఎండి నసీరోద్దీన్



**వీణవంక ఏప్రిల్ 29 (జనం సాక్షి )**వీణవంక మండలంలోని చల్లూరు గ్రామంలో మండే ఎండలను దాహానికి తల్లడిల్లుతున్న చల్లూరు గ్రామం నుండి రాక పోకలు సాగిస్తున్న వాహనదారులను ప్రజలను దృష్టిలో పెట్టుకొని మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన మహమ్మద్ నసీరోద్దీన్ తన సొంత ఖర్చులతో ముస్లిం మైనార్టీలతో కలిసి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవా తత్పరతను చాటుకున్నాడు. సోమవారం చల్లూరు గ్రామంలోని గాంధీ చౌక్ వద్ద ముస్లిం మైనార్టీల సహకారంతో గ్రామ ప్రజల సమక్షంలో ఎండి నసీరోద్దీన్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎండి నసీరో ద్దీన్ తోపాటు ముస్లిం మైనార్టీ కులస్తులు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఈ ఏప్రిల్ నెలలో ఎప్పుడు లేని విధంగా ఎండలు తీవ్రంగా ఉన్నాయని ఆయా పనుల మీద బయటికి వెళ్తున్న వాహనదారులు. పాదాచారులు ప్రజలకు ఉచితంగా చల్లటి నీళ్లను అందజేయాలని ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపా రు. చలివేంద్రం ద్వారా 24 గంటలు సేవలు అంది ంచడం జరుగుతుందని చల్లటి ఉచిత నీళ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్ర మంలో ముస్లింమైనార్టీలు ఎండి నసీరోద్దీన్.రెండు మసీదుల ఇమామ్లు ముంత సిమ్ ఆలం.జుబేర్ అన్సారి.మైనార్టీ మత పెద్దలు ఎండి.ఫసియొద్దిన్.ఎండి మునీరోద్దీన్.ఎండి షరీఫ్.ఎండి తాహెర్.ఎండి మిస్కిన్.ఎండి జమీల్.ఎండి జిలాని.ఎండి జావిద్.ఎండి మోసిన్.ఎండి ముస్తాక్.ఎండి జమీర్. మైనొద్దీన్.ఎండి కలీం.తోపాటు మాజీ సర్పంచ్ జక్కు నారాయణ.సురేందర్ రెడ్డి.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లోవోల్టేజ్ సమస్యను తీర్చాలని సెస్

## అధికారికి వినతి



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 29, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టంపల్లిలో నెలకొన్న విద్యుత్ ఓల్టేజ్ సమస్యను తీర్చి త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించాలని సోమవారం మాజీ ఎంపిటిసి ఒగ్గు బాలరాజ్ యాదవ్ సెస్ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఇటీవల కిష్టంపల్లిలో ఓల్టేజ్ విద్యుత్ సరఫరా కావడంతో టివిలు, ఫ్రిడ్జ్‌లు, కూలర్‌లు కాలిపోయాయని దీంతో వారికి ఆస్తి నష్టం జరిగిందని బాలరాజ్‌యాదవ్ వినతి పత్రంలో పేర్కొన్నారు. లో ఓల్టేజ్ విద్యుత్ సమస్యను తీర్చి త్రీ ఫేజ్ విద్యుత్ సౌకర్యం కల్పించి ఇక్కడి ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన కోరారు.

# క్రీడాకారులను అభినందించిన పోలీసులు



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 29, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ హైస్కూల్ విద్యార్థినిలు ఏప్రిల్ 27, 28 తేదిలలో రంగారెడ్డి జిల్లా కర్తల్ మండల్, చరికొండ గ్రామంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి పాఠశాలల ఆహ్వానిత వాలీబాల్ పోటీలలో మూడవ స్థానం సాధించిన జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులను సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్‌లు సోమవారం అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీర దారుఢ్యం కలుగుతాయని, క్రీడా కోటలో వివిధ రంగాలలో ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు. విద్యార్థులు చదువులతో పాటు క్రీడారంగంపై ఆస్తకి చూపాలని పిలుపునిచ్చారు. దీనిలో భాగంగానే పోలీస్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో వివిధ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆ క్యాంప్‌లలో విద్యార్థులు పాల్గొనలని సిఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ రమాకాంత్‌లు కోరారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ బుద్దె రాజేశ్వర్

## మాజీమంత్రి మండవ వెంకటేశ్వర్ రావు



**బోధన్, ఏప్రిల్ 29 ( జనంసాక్షి ) :** పార్టీలకు అతీతంగా సేవ చేయడంతో పాటు అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా బుద్దె రాజేశ్వర్ చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిపోయాడని మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్ రావు స్పష్టం చేశారు. సోమవారం చాలురా మండల కేంద్రంలో బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సాలూర గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడంతో పాటు ప్రభుత్వ లెవల్లో పనిచేసుకొని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడిన ఏకైక వ్యక్తి బుద్దె రాజేశ్వర్ అని ఆయన కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారాలు సైతం వారి వెన్నంటే ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే వరకు పనిచేసిన వ్యక్తి ఆయన అన్నారు. ఆయన మరణ వార్త విన్న వెంటనే షాక్ కు గురి కావడం జరిగిందని, జనహృదయనేత అకాల మరణం పార్టీతో పాటు ప్రజలకు సైతం తీరని లోటని మాజీమంత్రి మండవ వెంకటేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి, ఇల్తేపు శంకర్, ఇల్తేపు గంగారం, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోగినేని నరసయ్య, సాలూర షకీల్, అల్లె రమేష్, కొడాలి రవికుమార్, రామ్మూర్తి, పావులూరి వెంకటేశ్వరరావు, శివన్నారాయణ తో పాటు నాయకులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయండి

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య




**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 29, (జనంసాక్షి):** కరీంనగర్ పార్లమె ంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు గెలుపుకోసం ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 1వ తేదిన ఎలా ల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించతలపెట్టిన కర్నార్ మిటీంగ్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు విజ యవంతం చేయాలని సోమవారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మటి నర్సయ్య, మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి కోరారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ కార్నర్ మీటింగ్‌కు జనసమీకరణ లక్ష్యం నెరవే ర్చాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకిచ్చిన టార్గెట్ ప్రకారం జనసమీకరణ చేయా లని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి విస్తృతంగా ప్రచారం చేసి ఓటర్లను ఓట్లు అభ్యర్థించి కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావును అత్యధిక మోజార్టీతో గెలిపించాలని వారు కార్యకర్తలను కోరారు. కార్నర్ మీటింగ్‌కు కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుతో పాటు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్‌రెడ్డి హాజరవుతున్నందున కాంగ్రెస్ పార్టీ మండల కమీటీ సభ్యులతో పాటు వివిధ మండలాల కమిటీల అధ్యక్షులు, కమిటి సభ్యులు, వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు, మహిళ కమిటి అధ్యక్షులు, కమిటి సభ్యులు పాల్గొని జనసమీకరణ చేసి కర్నర్ మిటింగ్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోతు రాంచందర్ నాయక్, నాయకులు బండారి బాల్‌రెడ్డి, నంది కిషన్, రావుల ముత్యంరెడ్డి, మేడిపల్లి రవిలు పాల్గొన్నారు.

# ఆచన్ పల్లిలో కాంగ్రెస్

## నాయకుల ప్రచారం

**బోధన్, ఏప్రిల్ 29 ( జనంసాక్షి ) :** బోధన్ పట్టణం ఆచన్ పల్లి లో సోమవారం కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ మేరకు టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, పట్టణ పార్టీ అధ్యక్షులు పాషా, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వర్ రావ్, కాంగ్రెస్ నాయకులు వీరభద్రరావు, ధనుంజయ్, చింటు, ఇంద్రకరణ్, రామ్మూర్తి, హరికాంత్ చారి, సాయిలు, దీన్ దయాల్, గంగాధర్ గౌడ్, తలారి నవీన్ తదితరులు పాల్గొని ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు.




# కొనుగోలు కేంద్రాల తనిఖీ



**మల్లాపూర్ ఏప్రిల్29(జనంసాక్షి).** మండలంలో గల సెర్ప్ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఓబులాపూర్, మొగిలిపేట మరియు రాఘవపేట గ్రామాలలో నిర్వహిస్తున్న కేంద్రాలను జగిత్యాల జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (మార్కెటింగ్) జె. మల్లేశం గారు తనిఖీ నిర్వహించినారు. ఆయన మాట్లాడుతూ రైతులు శుద్ధిచేసిన నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో విక్రయించి %ూ% గ్రేడ్ రకానికి 2203/-రూ. లు మరియు కామన్ గ్రేడ్ రకానికి 2183/- రూ. ల కనీస మద్దతు ధర పొందాలన్నారు. వరుసక్రమం ప్రకారం ధాన్యాన్ని తూకంవేసి మిల్లులకు తరలించాలన్నారు. రైతులతో కూడా మాట్లాడడం జరిగినది. ఏర్పాటు చేసిన వసతులను మరియు రికార్డులను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో ఎ పీ యం,దేవరాజ్, వి ఓ ఎ లు లావణ్య, రమ్య ఆయా గ్రామాల కొనుగోలు కమిటీ నిర్వాహకులు మరియు రైతులు పాల్గొన్నారు.